అతడి చుట్టూ
బంగారు గూడు
అల్లుకున్న
ఆమె ఆశ ఏమైంది?

ఎస్.సీతారామ్ కథ

# నువ్వే...నా

అదేపనిగా ఫోన్ మోగుతూంటే తెలివొచ్చింది నాకు. నిద్రమత్తులోనే కళ్ళు తెరిచిన నాకు ఎదురుగా వాల్‌క్లాక్ ఆరు చూపిస్తోంది. ఎవడ్రా బాబూ ఇంత వుదయాన్నే? చిరాగ్గా లేవబోతూంటే మమ్మీలా వుంది లిఫ్ట్ చేసింది. రక్షించింది బాబూ అనుకుంటూ అటు తిరిగి పడుకోబోతూ వుంటే... నా గది దగ్గరికి వచ్చి పిలిచింది మమ్మీ

"చందూ... చందూ... నీకు ఫోన్"

"నాకా" ఆశ్చర్యంగా లేవబోతూంటే చెప్పింది మమ్మి "శ్రావ్యట"

ఏం కొంప మునిగింది తల్లీ విసుగ్గా వెళ్ళి ఫోన్ అందుకున్నాను. నేను "హలో" అనీ అనకుండానే అవతలనుండి ఆమె కంఠం...

"హలో చందూ గుడ్‌మార్నింగ్... నేనూ శ్రావ్యని"

"వాటే సర్‌ప్రయిజ్... ఇంత ఎర్లీ మార్నింగ్..."

"అవును... నువ్వు మర్చేపోయి వుంటావు... కానీ నేను మాత్రం నా బర్త్‌డే విషెస్ మొదట నీనుండే పొందాలనుకుంటూ..." మెల్లిగా అందామె.

"అరే బర్త్‌డేనా? హేపీ బర్త్‌డే టూ యూ... ఎక్కడ పార్టీ?" ఉత్సాహం లేకపోయినా అడిగాను. అసలే ఉదయాన్నే నిద్ర పాడు చేసిందని ఒళ్ళు మండుతోంది నాకు.

"పార్టీ ఏం లేదు సార్! కానీ పెద్ద విశేషమేంటో తెలుసా? ఈరోజు రవీంద్ర భారతిలో నా డాన్స్ ప్రోగ్రాం" ఆమె కంఠంలో సంతోషం స్పష్టంగా తెలిసిపోతోంది.

"అవునా? కంగ్రాట్యులేషన్స్ శ్రావ్యా?"



"ప్రోగ్రాం ఆరింటికి... తమరు ఫైవ్‌కల్లా రావాలి... రాగలరా?"

"హ్వాట్ ఫైవ్‌కా? అవ్వదేమో... క్లినిక్‌కొచ్చే కొంచెం మంది పేషెంట్స్‌ని ఎటెండ్ అయివచ్చేస్తా... ఇంత టైమ్ అని కరెక్ట్‌గా చెప్పలేను. బట్ ఐవిల్ కమ్... ఎందుకంటే నా ఫ్రెండ్ డాన్స్ ప్రోగ్రాం అంటే నాకు గొప్ప కదూ..." నవ్వుతూ

అన్నాడు.

"కమాన్ చందూ... బర్త్‌డే రోజు అడుగుతున్నాననేనా రావచ్చుగా... ఎంచక్కా గంటసేపు నాతో మాట్లాడొచ్చు"

"అవుననుకో ఈ విషయం నాకు ఎట్‌లీస్ట్ టూడేస్ ముందేనా చెప్పుంటే ఎట్లాగో ఎడ్జస్ట్ అయ్యేవాడిని... ఒక ఇంపార్టెంట్ కేస్ ఎటెండ్ అవ్వాలి... అయినా అది అయిన నెక్ట్స్ మినిట్... సారీ ఇక మినిట్స్ నీ డయాస్ ఎదురుగా వుంటానుగా"

"నీ ఇష్టం..." నిరుత్సాహంగా అందామె. "సడన్‌గా చెప్పి సర్‌ప్రైజ్ చేద్దామనుకొన్నా" పోన్లే... ప్రోగ్రాంకి మాత్రం రావడం మానేయకే... ప్లీజ్"

"తప్పకుండా వస్తాను. ఆల్ ద బెస్ట్" ఫోన్ పెట్టేశాడు. మమ్మీ వుంది వెనకాలే...' "ఏంటీ ఇంత ఉదయాన్నే?" ఆమె గొంతులో చిరాకు...

"బర్త్‌డే అట... అందుకని.." నేను లోపలికి నడిచాను.

మధ్యాహ్నం హాస్పిటల్ నుండి రాగానే ఉదయ శంకర్‌కి ఫోన్ చేశాను. అతనూ నేనూ కలిసే క్లినిక్ మెయిన్‌టెయిన్ చేసేది. సాయంకాలం నేను రాకపోవచ్చునీ... తననే చూసుకోమని చెప్పేసి పెట్టేశాను. ఆ పని అతనికి అప్పచెప్పేసినా నేను మాత్రం ఆరింటికే వెళ్ళడానికి నిశ్చయించుకొన్నా! పిచ్చిది రమ్మంటుంది గానీ గంటముందు వెళ్ళి నేనేం చేస్తాను!

ఏంటో ఆమెను తల్చుకుంటే నాకు నవ్వు... జాలీ రెండూ వస్తాయి.

ఆమె అంటే నాకు ప్రత్యేకమైన అభిప్రాయం అంటూ లేదు. ఎప్పుడో రెండేళ్ళ క్రితమనుకొంటా నాకు జూనియర్ కవ్ ఫ్రెండ్... ఈమెను పరిచయం చేసింది. ఆ తర్వాత ఈమె రెండుమూడు సార్లు కలిసింది. నేను సాధారణంగా ఎవ్వరితోనైనా చాలా ఫ్రీగా మూవ్ అవుతాను. ఇక డాక్టర్‌గా నాకది అవసరం కూడా! ఈమె అప్పటినుండి నాకు ఫోన్స్ చేయడం, కలవటానికి ప్రయత్నాలు చేస్తుండేది. నేను మంచి ఫ్రెండ్‌లా రెస్పాన్స్ ఇచ్చేవాడిని. కానీ తర్వాత తర్వాత ఆమెకు నేనెంత ఇంపార్టెంటో ఆమె ప్రవర్తనవల్ల స్పష్టమయ్యేది... అసలు నానుండి తనేం ఎక్స్పెక్ట్ చేస్తోందో అఫ్‌కోర్స్ ఒక అమ్మాయి, ఒక అబ్బాయి అంటే ఇంట్రెస్ట్ చూపిస్తోందంటే... ఆశించేవి ప్రేమా... పెళ్ళి ఇవేగా...? ఈమే అలాగే అయితే అది పూర్తిగా ఆమెదే తప్పు... ఎందుకంటే వీలైనంత వరకూ ఆమె ఆశలకు నానుండి ఎటువంటి ప్రోత్సాహం కలగనివ్వను.

పెద్ద అందగత్తె కాకపోయినా ఏదో ఆకర్షణ వుంటుంది ఆమెలో. అయితే అదేమీ నాలో ఆమెపై ఇంకో అభిప్రాయాన్ని కలిగించలేదు. బహుశా ఆమె నా స్టేటస్‌కి సరిపోకపోవచ్చు. నేనిప్పుడిప్పుడే పేరు తెచ్చుకుంటున్న డాక్టర్‌ని... ప్రేమలాంటివి ఇలాటి వాళ్ళ చుట్టూ అల్లుకొంటే నాకొచ్చే పేరు మాటేంటీ? ఆమెకు నేనంటే ప్రేమ, ప్రాణం అన్పించినప్పుడు మాత్రం అయ్యో ఈమొక భగ్నప్రేమికురాల్లా బాధపడాల్సొస్తుందేమో అన్న జాలి కల్గుతూ వుంటుంది. అయినా ఎక్కడో కాజ్‌వల్‌గా పరిచయమయినామె నామీద

ఇంత అభిమానాన్ని పెంచుకోడానికి కారణం? లవ్ ఎట్ ఫస్ట్ సైటా? ఏమో? ప్రక్కమీద అటూ ఇటూ దొర్లుతున్నా... పక్కనే పంకజ్ ... గొంతు టేప్ రికార్డర్ లోంచి విన్పిస్తోంది.


"సబ్‌కో మాలూమ్ హే మై షరాబీ నహీ!
ఫిర్‌భీ కోయీ పిలాయేతో మే క్యా కరూ?"

నా వెహికిల్ రవీంద్రభారతిలో పార్కు చేసేసరికి ఆరుంపావు గబగబా లోపలికి వెళ్తుంటే ఎదురయ్యింది. నా ఫ్రెండ్ సునీత చాలారోజుల తర్వాత. ఈమే శ్రావ్యని పరిచయం చేసింది నాకు. మెడలో మంగళసూత్రాలతో పక్కా గృహిణిలా... నిండుగా...

"హాయ్ సునీతా" ఆనందంగా విష్ చేశాను. ఆమె సంతోషంగా నవ్వింది. అంతలోనే "ఏంటీ చందూ నిన్నేదో ఐదుకల్లా రమ్మందంటుగా... ఎట్‌లీస్ట్ ఓ పావుగంట ముందైనా వస్తావని ఎదురుచూసి అప్‌సెట్ అయింది... పద లోపలికి "నాతో పాటే లోనికి వచ్చిందామె. ఇద్దరం సెకెండ్ రోలో కూర్చున్నాం. అప్పటికే స్టార్ట్ అయింది ప్రోగ్రాం. కూచిపూడి డ్రెస్‌లో కొత్తగా కన్పించింది శ్రావ్య నాకంటికి. ప్రక్కకి తిరిగి అడిగా "షీ ఈజ్ యువర్ హబ్బీ?"

"ఫైన్... ఇదుగో ఈమె ప్రోగ్రాం అంటే నిన్ననే వచ్చాను ఊర్నుండి... నీకు ఫోన్‌చేసే టైమ్‌కి ప్రక్కనే వున్నాను. ఓ పావు గంట ముందైనా వచ్చి వుండాల్సింది... నిజంగా చాలా బాధపడింది తెలుసా? సరిగ్గా డాన్స్ చేస్తుందో చెయ్యదో అని భయమేసింది తెలుసా?..." చెప్పుకెళ్ళిపోతోంది సునీత.

ఎందుకో ఎప్పుడు సునీత, శ్రావ్య గురించి మాట్లాడినా, ఓ మంచి ఫ్రెండ్ కోసం నిజాయితీగా తపన పడ్తున్నట్లు అన్పిస్తుంది. నాకు తెలుసు వాళ్ళిద్దరూ



ప్రాణస్నేహితురాళ్ళు.

శ్రావ్య డాన్స్ చూడడం అదే మొదటి సారి. బాగుందని పించింది. అంతకంటే వింతగా అన్పించింది. డాన్స్ అంతసేపూ శ్రావ్య గురించి సునీత చెప్పిన విషయాలు ఇప్పుడు మాత్రం శ్రావ్య నాకంటికొక ఫూల్‌లా కన్పిస్తోంది. సెంటిమెంటల్ ఫూల్! ప్రేమ లేకపోవచ్చు... నాపైన సునీత మాటల ప్రకారం... కానీ ఏదోరకంగా నేనంటే పిచ్చి! అది ఏవిధంగా అయితేనేం? నాకైతే సిల్లీగా అన్పించింది...

ప్రోగ్రాం అవ్వగానే శ్రావ్య దగ్గరికి వెళ్ళాను నేను. ఆమె చుట్టూ చాలామంది చేరారు అప్పటికే... నన్ను చూడగానే పరుగెత్తుకొంటూ వచ్చింది నా దగ్గరికి..

"ఏంటి చందూ అంత లేటుగానా వచ్చేది...? గొప్పోడివేలే? నీ గొప్పతనం ఇక్కడ కూడా చూపించాలా?" కాటుక దిద్ది పెద్దవి చేసిన కళ్ళనిండా నీళ్ళు.

"ఏయ్ ఏంటదీ... అసలు వచ్చానుగా... ఆ పేషెంట్‌ని పంపించేసి ఎంత ఆదరాబాదరాగా వచ్చానో తెలుసా?" అబద్ధం ఆడేస్తున్నాను.

"పోన్లే ఎలాగోలా వచ్చావు. అసలు రాకుండా వుండి వుంటేనా?" అల్పసంతోషి పాపం. "వస్తాను శ్రావ్య. రేపు కలుస్తాలే... ఎనీవే కంగ్రాట్స్ బాగా చేశావు" చెప్పేసి వచ్చేశాను బయటికి.

నా వెనుకే వచ్చింది సునీత... "బై సునీతా... గుడ్‌నైట్" చెప్పి నేను స్కూటర్ స్టార్ట్ చెయ్యబోతుంటే సంశయిస్తున్నట్లు పిలిచింది "చందూ" అని... ఒక క్షణం ఆగాను.

"ఒక్కమాట..." నాకు తెలుసు తప్పక శ్రావ్య గురించేనని.

"చందూ... నేను చెప్పిందంతా పక్కన పెట్టేయి... మామూలుగా ఆలోచించి, ఆమెను నీ జీవితంలోకి అంగీకరించలేవా? పిచ్చిది అది మెంటల్‌గా నీ భార్యగా ప్రిపేరై వుంది. ఇప్పుడు ఏమైనా నెగిటివ్‌గా జరిగితే... నా ఉద్దేశం ప్రకారం అది ప్రీకింక వుండదు. ఒకరకంగా దానిదీ తప్పే... కానీ ఇంకోలా ఆలోచించూ... నువ్వు పెళ్ళి చేసుకోవాలి. అదీ శ్రావ్యనైతేనేం? పోనీ నీస్థితికి సరిపోదు అంటే నువ్వు పెళ్ళి చేసుకొంటే అది పేదదెలా అవుతుంది? అయినా నువ్వు పేద, గొప్పల గురించి ఆలోచించేంత సంకుచిత భావాలు వున్నవాడి వనుకోను... ఏంటీ పెద్ద ఆరిందలా మాట్లాడుతున్నాననుకొంటున్నావా? దాని పరిస్థితి నాకు తెలుసు కాబట్టి చందూ.... ప్లీజ్ "ఆమె కళ్ళల్లో నీరు...

"ఏంటి సునీత నువ్వు అట్లాగే మాట్లాడతావు? ఆమె మూఢనమ్మకాలకు నేనా బాధ్యుడిని? ఏనాడైనా ఆమంటే ఇష్టమని గానీ, ఆమెతో తిరగడం గానీ చేశానా? తెలిసో తెలీకో ఆవేశంలోనో ఏవో నమ్మకాలతో అలా ప్రవర్తిస్తే మనం మార్చాలి మంచిగా అంతేగానీ "నా కోపాన్ని మధ్యలో త్రుంచేసింది ఆమె."

"అదేం చిన్న పిల్ల కాదుగా... కోయిన్స్‌డెన్స్ కావచ్చు. నలుగురూ చెప్పారని అది నీ భార్యనే అవుతాననుకోవటం దాని ఖర్మే కావచ్చు... కానీ నువ్వెందుకు ఆమెను నీ

భార్యగా అంగీకరించలేవూ?'' దాన్ని నీకు పరిచయం చెయ్యడం, దానికి దురదృష్టం కాకుడదు ... ప్లీజ్... చందూ...''

ఇంటికొచ్చి పడుకొన్నా అవే గుర్తు వస్తున్నాయి.

జాతకాలంటే తెగనమ్మకం పిచ్చివున్న శ్రావ్యకు ఓ జ్యోతిష్యుడు నీ భర్త డాక్టర్... అదీ ఓ ఫ్రెండ్ ద్వారా పరిచయం అవుతాడు అన్నాడంటా. అలాగే నేను పరిచయం అయిన కొన్నాళ్ళకి శ్రావ్య ఓ స్వామీజీ దగ్గరికి వెళ్ళి, నా గురించి చెప్పి అతనేనా నా భర్త? అంటే అతనేవో కొంతసేపు ధ్యానంలో వుండి... అవీ ఇవీ చూసి చివరికి అతనేమ్మా అన్నాడంట. తర్వాత ఎవ్వరిదగ్గరకు వెళ్ళినా, ప్రశ్నలు వేయించినా నేనే ఆమె భర్తని అని చెప్పడంతో నమ్మకం పెరిగిపోయిందంట. ఫోన్‌లో మమ్మితో నాతో మాట్లాడుతూ తన వాళ్ళతో మాట్లాడే సంతృప్తిని పొందేదంట.

తల్లి తండ్రి పెళ్ళి సంబంధాలు చూడబోతే వద్దు అని చెప్పి నాకాబోయే వాడు త్వరలోనే వస్తాడు... మీరేం కంగారు పడక్కర్లేదని తాపీగా చెప్పిందంట... ఇవన్నీ సునీత చెప్తుంటే నాకు ఆశ్చర్యం అన్పించింది. మరీ ఇంత మూఢనమ్మకాలా? రేపు శ్రావ్యని కలిసి క్లాసు తీసుకోవాలనుకున్నా!

మర్నాడు ఆమె ఆఫీసు కెళ్ళా మొదటిసారిగా. అక్కడినుండి ఆమెను తీసుకొని పబ్లిక్‌గార్డెన్స్ కెళ్ళాను. ఆమె కళ్ళలో ఎంత ఆనందమో!

కూర్చోగానే మొదలెట్టేశా ''చూడు శ్రావ్యా నువ్వు ఇంకా చిన్నపిల్లవి కావు అవునా? ఒక్కసారి ఆ జాతకాల లోంచి, నమ్మకాలలోంచి బయటకు రా... వాస్తవాలని చూడు ''నెమ్మదిగా చెప్తుంటే ఆమె కళ్ళూ పెద్దవి చేసుకొని చూసింది.

''ఏంటీ జాతకాలా? ఎవరు అన్నారూ? '' ఆశ్చర్యంగా అడిగింది.

ఎవరైతేనేం? చూడు ఇప్పుడు ఫర్వాలేదు ... రేపొద్దున్న నీ పెళ్ళై, హజ్బెండ్ వచ్చాక

## విషయం



సుధాకర్ కోపంతో మండిపడుతూ భార్యనడిగాడు. ''మీ అమ్మను నీతో తీసుకురావద్దని. టెలిగ్రామిచ్చాను కదా?''

''అందింది. ఆ టెలిగ్రామ్ విషయం తెల్సుకోటానికే వచ్చింది మా అమ్మ'' అందతడి భార్య దబాయింపుగా.

—ఎమ్.బి.కళ్యాణి (బెండమూర్లంక)

ఇవన్నీ తెలిస్తే నీ జీవితం ఎంత నరకమౌతుం దో ఆలోచించావా?

బహుశా నా నోటితో ఎవరికో హజ్బెండ్ అనడం వచ్చరేదేమో అదోలా పెట్టింది మొహం... "చెప్పు" ధైర్యం కూడదీసుకొం టున్నట్లు అంది.

"అందుకే ఆ ట్రాష్ అంతా మర్చిపో! పిరికివాళ్ళే నమ్ముతారు ఈ ప్రశ్నలూ, జాతకాలు... ఇవన్నీ ఒట్టి పిచ్చినమ్మకాలు... దాన్ని మనం గుడ్డిగా నమ్మి ఫాలో అయితే ఇదుగో ఇలాగే బాధపడాలి... చూడు నువ్వంటే నాకు అభిమానం వుంది... మంచి ఫ్రెండ్‌గా నీకో స్థానం ఎప్పుడూ వుంటుంది... నీకేం కష్టం వచ్చినా, సుఖం వచ్చినా నాతో పంచుకోవచ్చు. అఫ్‌కోర్స్ నీ హజ్బెండ్ ఒప్పుకొంటేనే" జోకులా నవ్వా ను. ఆమె మాత్రం మోకాళ్ళలో తలపెట్టు కొని నేలవైపే చూస్తోంది.

"చెప్పు... చెప్పు... తలెత్తకుండానే అం ది."

"చెప్పడానికేముందీ... మంచిగా నా మాటవిని చక్కగా ఎవర్నైనా పెళ్ళి చేసుకో. .. ఈ భ్రాంతిలోంచి బయటపడు. ఒక్క మాట చెప్పనా! ఈ జాతకాలు స్వామీజీలు అంటే నమ్మకం లేనివాళ్ళలో నేను మొదటి వాడిని... ఐవాంట్ యు బి ద నెక్స్ట్ వన్... ఓకె... పెళ్ళికి మాత్రం పిలవడం మర్చిపో కు"

"ఓకె..." ఆమె గబుక్కున లేచింది... " పేద్ద ఏదో మాట్లాడాలంటే పరుగెత్తుకొ చ్చా... ఇంతేనా... పాపం ఇంటి దగ్గర సునీత వెయిట్ చేస్తూ వుంటుంది"

ఈసారి నవ్వింది ఆమె... "అంత పని పట్టి నే పెళ్ళికే పిలిస్తే పేద్ద వచ్చేసినట్టే. నిన్న డాన్స్ ప్రోగ్రాంకే అంత డాబుగా వచ్చావూ? వస్తానయితే..."

నాకాశ్చర్యం వేసింది. గుడ్‌గాడ్ ఇంత తేలిగ్గా వింటుందనుకోలా? ఏమైనా సునీత ఈమె గురించి కాస్త ఎక్కువే చెప్పిందేమో అన్పించింది.

"డ్రాప్ చెయ్యనా?" అడిగాను మొహ మాటానికి.

"అక్కర్లేదు... నేను ఆటోలో వెళ్ళిపో తా..." గబగబా నడిచిపోతున్న ఆమె వింతగా అన్పించింది.

రాత్రి పది గంటలు... నిమిషమొక యుగంలా గడుస్తోంది... సునీతయితే అదిగో అక్కడ ఆ రూం మూసివున్న తలుపువైపే ఏడుస్తూ చూస్తోంది... నాకూ చెప్పలేని ఉణుకు, టెన్షన్... ఈ హాస్పిటల్‌కి నేను వచ్చి పావుగంటయిపోయింది. సునీత నా దగ్గరకు వచ్చింది మళ్ళీ... "చందూ ఏం కాదుకదూ... శ్రావ్యకి?" ఈ మాట అడగడం ఆమె ఏ వందోసారో?

నేను ఫోంచేస్తుంటే సునీత ఫోన్ చేసి చెప్పింది... శ్రావ్య స్లీపింగ్ పిల్స్ మింగిందని , సమయానికి ఆమె తల్లీ తండ్రీ కూడా లేరని... ఏడుస్తూ చెప్తూంటే నేను నిజంగా షాక్ తిన్నాను. హాస్పిటల్ పేరు అదీ కనుక్కొని వెంటనే వచ్చేశాను. లోపల ఆ రూంలో ఆమె వుంది... ఒక్క నిమిషం లేటైనా ప్రమాదమయ్యేదే... అయినా ఇప్పటికీ నమ్మకంగా చెప్పలేమన్నారు డాక్టర్. .. వాళ్ళ ప్రయత్నం వాళ్ళు చేస్తున్నారు. నావల్ల పోయిన ప్రాణాన్ని వాళ్ళు ఆపాలని... ఓ గాడ్... ఆమెక్షేమం కాకుండా చెయ్యి...

మొదటిసారిగా దేవుడిని ప్రార్థించా? నా చేతిలో తడిసి నలిగిపోయి వున్న కవర్... ఇందాకే సునీత ఇచ్చిందది... శ్రావ్య నాకిమ్మని చెప్పిందట....


అది విప్పుతుంటే చేతులు ఒణుకుతున్నాయి. లోపల ఓ కాగితం...

"చందూ!

ఎంత బాగా చెప్పావూ! ఈ నమ్మకాల ట్రాష్‌లోంచి బయటకొచ్చి ఇంకొకతన్ని పెళ్ళిచేసుకుని హాయిగా వుండాలి? అదీ పెళ్ళికి నిన్ను పిలవాలా? బహుశా నీ అంత మెకానికల్‌గా వుంటే తప్పక అలాగే చేసి వుండేదాన్నేమో? కానీ దేవుడు నాకు పిచ్చి మెంటాలిటీ ఇచ్చాడు. జాతకాలంటే నమ్మకంలేని నీకు అది ఎంత అబద్ధమో? నమ్మకమున్న నాకు అంత సత్యం. బహుశా అమ్మాయిలు అబ్బాయిలంటే ఏదో రకంగా ఆకర్షణ పెంచుకుంటారు. కానీ నేను నలుగురూ నువ్వే నా భర్తవి అని చెప్పడంతో ఆకర్షణ పెంచుకున్నాను. అందరూ తనకి నచ్చినవాళ్ళతో జీవితాన్ని ఊహించుకున్నట్లే, ఈ మూఢనమ్మకాలతో నీతో జీవితాన్ని ఊహించుకున్నా... నాకు తెలిసిన నా భవిష్యత్తు నీ భార్యగానే... నా మనస్సింకోలా అంగీకరించలేదు. అందుకే నీకు ఆసక్తి లేదు అని తెలుస్తున్నా నావాడివేలే అన్న నమ్మకంతో ఎప్పటికైనా మారతావనే నమ్మకంతో నీకు ఫోన్‌లు చేస్తుండేదాన్ని... కానీ నువ్వు ఈరోజంత స్పష్టంగా చెప్పేసరికి నేను భరించలేని వాస్తవం ఎదురైతే నేను తట్టుకోలేకపోయా! ఆఖరిసారిగా అంటే గొంతు అదే మీ మమ్మీది వినాలనుకున్నా... ఎంతైనా నా నమ్మకం మేరకు ఆమె నా అత్తగారుకదా! నే బతికి వుంటే ఈ నమ్మకాలు నిజమయ్యేవేమో అన్న సంతృప్తితోనైనా చచ్చిపోతున్నాననుకో!

వుంటాను మరి
నీ శ్రావ్య!

అదొకలా అన్పిస్తోందీ? ఎవరీ శ్రావ్య... అందరూ అన్నట్లు నాకూ ఆమెకూ ఏమైనా



# అతి పెద్ద పైప్ లైన్

ఇరాన్ దేశంనుండి సహజవాయువును సరఫరా చేసే పైప్‌లేన్, కలకత్తావరకు వెయ్యాలనే పథకం ఆలోచనలో ఉన్నది. 3,300 కిలోమీటర్ల పొడవుండే ఈ పైప్‌లైన్ ఇరాన్, పాకిస్తాన్‌ల గుండా భారతదేశంలోని కలకత్తావరకు వెయ్యబడుతుంది. ప్రతి సంవత్సరం, మన విదేశీ మారక ద్రవ్య నిల్వల నుండి నాలుగోవంతు ధనం కేవలం పెట్రోల్‌ను కొనడానికి ఖర్చయ్యిపోతుంది. ఈ పైప్‌లేన్ నిర్మించి సహజవాయువును తెచ్చుకుంటే, భారతదేశానికి ఇంత భారం ఉండదు.

—ప్రాతూరి.

బంధం వుందా? బహుశా నేనామెగురించి తప్పుగా అంచనా వేశానేమో? ఏదో మైకం లో ఇలా అంటోందీ... పెళ్ళయితే మారిపో రా అనుకున్నా... ఇప్పుడీమెకేమైనా అయితే పరోక్షంగా నేనే బాధ్యుడిని... కానీ ఎంతవర కూ? నేనేం మాయమాటలు చెప్పలేదే? తనంతట తానే ఊహించుకుంది. తన బ్రతుకు తానే... ఛత్ చావు బ్రతుకుల మధ్య వున్నామెనుకూడా బ్లేమ్ చేస్తున్న నన్ను చూస్తే నాకే చిరాకేసింది... మొదటి సారిగా భక్తుడనయ్యాను నేను. దేముడు నా మొరాలకించినట్లున్నాడు.

ఆమె బ్రతికింది అన్న మాట ఈసారి నాకెంత ఆనందంగా విన్పించింది అంటే... ఆ సమయం చాలు నేనో నిర్ణయానికి రావడానికి... ఎప్పుడో చదివాను... మనం ఇష్టపడేవాళ్ళకంటే... మనని ఇష్టపడేవాళ్ళని పొందితేనే సుఖంగా వుండవచ్చు అని... అది నాకు ఇంతకుముందు తెలీదనికాదు... కానీ దేనికైనా టైము రావాలిగా....

సరిగ్గా సంవత్సరం తర్వాత నా గదిలో కూర్చున్న శ్రావ్య అంటోంది... "మొత్తానికి ఈ జాతకాలు అవీ నిజమని ఒప్పుకుంటావా?"

"ఛత్... నేన్నమ్మను... అంతా ట్రాషే అని ఇప్పటికీ అంటూ... ఏదో అమ్మాయివీ... తెగ వెంటబడ్డావు... చివరికి పాపం చచ్చిపోవడానికికూడా సిద్ధపడ్డావని చేసుకున్నానంతే..." నవ్వుతూ చెప్పాను.

"సరే నీ వాదన అది కావచ్చు... నా నమ్మకం ఇది కావచ్చు... ఏదైనా మనిద్దరికీ రాసిపెట్టుంది ఇంతకీ...." నవ్వుతూ తను అంటుంటే ఎదురుగా కూర్చున్న మమ్మీ అంది "ఏమైనా మా ఇంట్లో తెగ ఫోన్లు మ్రోగే గొడవ తగ్గింది"

*

# పరుగు



ఆ రైతుని ఆదుర్దాగా అడిగాడు అవధాన్లు "నీ సపోటా తోటకి అడ్డంపడి వెళ్తే ఏడు గంటల రైలు దొరుకుతుందా అప్పన్నా?"

"ఏడు గంటలదేం ఖర్మ! తోటలో వున్న 'ఆబోతు' మిమ్మల్ని చూసిందంటే ఆరు గంటల రైలే దొరుకుద్ది పంతులు గారూ... నింపాదిగా చెప్పాడా రైతు.

—ఎస్.బి.కళ్యాణి (బెండమూర్లంక)